అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 19 డిసెంబర్ 2022 పేజీలు : 04

కుట్రదారుడు చంద్రబాబు... మాట తప్పనోడు జగన్మోహన్ రెడ్డి...

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి

పుట్టపర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఇచ్చిన మాట తప్పని నైజం జగన్‌దని, అధికార కాంక్ష చంద్రబాబు దని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిలు విమర్శించారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నారాయణ, ఎంపి గోరంట్ల మాధవ్, జడ్పిచైర్‌పర్సన్ బోయగిరిజమ్మ తదితరులు పాల్గొని వైఎస్ఆర్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ, వైసిపి శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు. నిజనిజాలు తెలుసుకోవాలన్నారు. 5 యేళ్ళకు ఒకసారి వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. ఓటు ప్రాధాన్యతను గుర్తించి అలసత్వం వహించ కూడాదన్నారు. 14 యేళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రజలకు చేసింది శూన్యమన్నారు. 2014 ఎన్నికల ముందు 100 పేజీల మ్యానిఫెస్టో ప్రకటించి అధికారం వచ్చాక దానిని తొలగించిన ఘనుడు చంద్రబాబు అన్నారు. నమ్మి ఓటు వేసిన ప్రజలను మోసం చేశాడన్నారు. రాజధాని అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ సామ్రాజ్యాన్ని సృష్టించాలని చూశాడన్నారు. కొందరి స్వార్థం కోసం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ద్రోహం చేశాడన్నారు. పత్రికలు, మీడి యా, ఫోటోలను అడ్డు పెట్టుకొని దుష్ప్రచారాలు, కుట్రలు పన్నుతున్నారని, వైఎస్.జగన్మోహన్ రెడ్డి 3,648 కి.మీ.మేర పాదయాత్ర చేసి ప్రజల అవసరాల నుండి పుట్టినదే వైసిపి మ్యానిఫెస్టో మిగతా 3 లో

మేము షోలు చేయం.. శాశ్వత పనులు చేపడుతున్నాం

- సంక్షేమ పాలనను చేతల్లో చూపిస్తున్నాం - ఉనికి కోసమే ప్రతిపక్షాలు డ్రామాలు - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ప్రతిపక్ష పార్టీల మాదిరి తాము షోలు చేయమని శాశ్వత ప్రాతిపదికన పనులు చేతల్లో చేసి చూపిస్తున్నామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని 36వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ మణికంఠారెడ్డితో కలిసి ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మూడున్నరేళ్లలోనే ప్రతి మిగతా 3 లో

లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రు

రాజ్యాంగ స్ఫూర్తిగా జస్టిస్ చిన్నపరెడ్డి తీర్పులు

- అట్టడుగు ప్రజల అభ్యున్నతికి న్యాయస్థానాలు నిలవాలి
- జస్టిస్ చిన్నపరెడ్డి శత జయంతి సభలో జస్టిస్ చంద్రు

అనంతపురం సిటీ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

రాజ్యాంగ స్ఫూర్తిగా జస్టిస్ చిన్నపరెడ్డి తీర్పులు నిలిచాయని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రు పేర్కొన్నారు. జస్టిస్ చిన్నపరెడ్డి శత జయంతి సందర్భంగా నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో విధ్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ స్ఫూర్తి జస్టిస్ చిన్నపరెడ్డి తీర్పులు అన్న సదస్సులు సీనియర్ న్యాయవాది గురుప్రసాద్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు (ఇబిసి) రిజర్వేషన్లు అమలు చేయవచ్చునని ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థలో 200 మందికిపైగా న్యాయమూర్తులు ఇప్పటి వరకు వచ్చి వెళ్లి ఉంటారని, వారిలో ఐదారుగురే న్యాయ చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటారని, అందులో జస్టిస్ చిన్నపరెడ్డి ఒకరని కొనియాడారు. సామాన్యులు పేద ప్రజల కోణంలో ఆలోచించి ఆయన తీర్పులు ఇచ్చే వారన్నారు. నాడు జస్టిస్ చిన్నపరెడ్డి ఇచ్చిన తీర్పులు నేటికి శిరోదారంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అరవిందో కేసులో మత విధానాలు ఆచరించే విషయంలో వ్యక్తులకు వ్యక్తిగత స్వేచ్ఛ ఉంటుందని ఇచ్చిన తీర్పు నేడు జరుగుతున్న పరిణామాలకు సరిపోతుందన్నారు. దేశంలో ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో మత మార్పిడులకు వ్యతిరేక చట్టం తీసుకొచ్చారని ఎవరైనా మతం మారాలంటే కలెక్టర్ల అనుమతి పొందాలన్న నిబంధనలు పొందాలని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రాథమిక హక్కులకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఎవరికి నచ్చిన మత విశ్వాసాలు వారికి హక్కుగా ఉంటుందని అందుకు ఎవరి అనుమతులుపొందాల్సిన అవసరం లేదని రాజ్యాంగం చెబుతోందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా కర్ణాటకలో హిజాబ్ వివాదంలో దాదాపు 20వేల మిగతా 3 లో

సమావేశంను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి వైసిపి సభ సక్సెస్

- పార్టీ శ్రేణుల్లో జోష్... -2024లో 50 వేల మెజారిటీ లక్ష్యం
-త్వరలో కార్యకర్తలకు,నాయకులకు న్యాయం -ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

సమావేశానికి హాజరైన అశేష ప్రజానికం

పుట్టపర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి నియోజకవర్గ వైసిపి విస్తృత స్థాయి సమావేశం సక్సెస్ కావడం పట్ల వైసిపి పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తీవ్ర అంసతృప్తుల నడుమ మంత్రి పెద్దిరెడ్డి పర్యటన సాగింది. అందుకు భిన్నంగా పుట్టపర్తి కేంద్రంలో సభ సక్సెస్ అయినట్లుగాను భావించాలి. అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లా 14 నియోజకవర్గాలకు భిన్నంగా పుట్టపర్తి సభ సానుకూలంగా జరగడం పట్ల మంత్రి పెద్ది రెడ్డితో పాటు ఆ పార్టీ శ్రేణుల్లో జోష్‌నునింపినట్లు అయ్యింది.

50 వేల మెజారిటీ గెలుపే లక్ష్యం

పుట్టపర్తి నియోజకవర్గంలోని మిగతా 3 లో

పెద్దిరెడ్డి రాకతో కదిరి వైసిపి నాయకులు కార్యకర్తల్లో సరికొత్త జోష్

- మంత్రి పెద్దిరెడ్డి హమీతో అసమ్మతి నేతలందరూ మిలాఖత్
- ఎమ్మెల్యే సిద్ధారెడ్డి నాయకత్వానికి నీరాజనాలు పట్టిన వైసిపి శ్రేణులు
- ఎమ్మెల్యేగా ఎవరు పోటీచేసినా పార్టీ గెలుపుకై సర్వశక్తులు ఒడ్డి గెలిపించుకుంటాం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :

పట్టణంలోని అమృత ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన కదిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, రాష్ట్ర విద్యుత్, ఆటవీ, భూగర్భగనులు శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాకతో వైసిపి నాయకులు, కార్యకర్తల్లో సరికొత్త జోష్ నింపింది. స్థానిక అమృత పంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశానికి వైసిపి సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మాలగుండ్ల శంకరనారాయణ అధ్యక్షతన ఎంపి గోరంట్ల మాధవ్, జడ్పి ఛైర్మెన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి హాజరుకాగా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసిపి శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ధరికి చేర్చడంలో నిరంతరం శ్రమిస్తున్నాడన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు అన్నారు. ఏపిలో గతంలో ఎన్నడూలేని విధంగా సంక్షేమ పథకాలను తీసుకువచ్చి రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విరివిగా చేపట్టి జనరంజక పాలనను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు పాటు పనిచేసి ప్రజలకు ఏమి ఒరగబెట్టారో వివరించాలని తేల్చి చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అనాడు ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చి పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన విదానానికి తోడ్పాటు నందించి అండగా నిలిచాడన్నారు. తండ్రి చూపించిన బాటలోనే తనయుడు జగన్ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకవచ్చి గ్రామ వార్డు, సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే పాలనను తీసుకువచ్చాడన్నారు. భారతదేశం మొత్తం ఏపిని రోల్‌మాడల్‌గా తీసుకునే విదంగా జగన్ పరిపాలన సాగిస్తున్నాడన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. బిసి వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి 82వేల పైచిలుకు నాయకులకు ప్రభుత్వ శాఖలలో పదవులను కట్టబెట్టి బిసిలను అగ్రస్థానంలో కూర్చోబెట్టారన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకుని ఎటువంటి ప్రాధాన్యత మిగతా 3 లో

అందరి చూపు శైలు వైపు

సాకే శైలజానాథ్

గార్లదిన్నె, డిసెంబర్ 18 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం రాష్ట్ర రాజకీయాలలో రాటు తేలినటువంటి అపరచానిక్యుడు మాజీ మంత్రి, మాజీ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ ఇటీవలే తన పిసిసి పదవిని వదులుకుని తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుచుకోవాలనేటువంటి చర్చనీయాంశంపై పలు పార్టీలకు చెంది నటువంటి జిల్లా నాయకులు నియోజకవర్గం నాయకులు తమ పార్టీలోకి రావాలంటూ కొందరు తనను సంప్రదిస్తున్నప్పటికీ ఆయన మాత్రం ఎన్నికల సమయం చాలానే ఉందని సమాధానం దాటవేస్తూ తమ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాలు ఆయా మండలాలలో నిర్వహించు కుంటూ తమ కార్యచరణ కొనసాగిస్తున్నారు. అయితే అప్పటి కాంగ్రెస్ ఫార్టీలో అప్పటి సీఎం దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దగ్గర ఎంతో విధేయుడుగా ఉంటూ 2004లో రాష్ట్ర క్యాబినెట్ హోదా ప్రభుత్వం విప్పుగా పనిచేసి చేపట్టి 2009 కాంగ్రెస్ పార్టీ రెండో సారి కూడా అధికారం చేపట్టినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి వర్గంలో రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ మంత్రిగా పదవీ బాద్యతలు చేపట్టిన ఆయన రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందినటువంటి వ్యక్తులలో సాకే శైలజానాథ్ కూడా ఒకరని రాజశేఖర్‌రడ్డి మరణాంతరం కాంగ్రెస్ పార్టీతోనే నేటి వరకు కొనసాగుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అద్యక్షులుగా కూడా పనిచేసినటువంటి సాకే శైలజానాథ్‌ను శింగనమల నియోజకవర్గ వివిధ పార్టీ నాయకులు తమ పార్టీలోకి రావాలంటూ కొందరు పట్టుంబడుతున్న ఏ విషయాన్ని పార్టీ మార్పులపై ఎలాంటి నిర్ణయాన్ని తెలుపకుండా తమ పార్టీకి చెందినటువంటి నాయకులను కార్యకర్తలను తరచూ కలుస్తూ సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపుతూ మీ కోసం నేనున్నానంటూ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందినటువంటి నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ రాబోయే రోజులు మీకు మంచిగా ఉంటాయని సాకే శైలజానాథ్ కార్యకర్తలకు భరోసా నింపుతున్నారంటే ఏ పార్టీ వైపు వెళ్తారోనని ఆయన అభిమానులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే నియోజకవర్గ సమస్యలు పరిష్కరించి రాజకీయాల వైపు వెళ్తారంటూ ఆయన కార్యకర్తలకు ఘాటుగా సమాదానాలు తెలియజేశారు. అయితే సాకే శైలజానాథ్ ఏ పార్టీ వైపు వెళ్తారని చాలా మంది ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు.

పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటే ఆటోలు కాలుస్తారా..!

- పోలీసులు వీటికి ఆదిలోనే ఫుల్ స్టాప్ పెట్టాలి
- టీడీపీ నేత ఆటో దహనంపై మండి పడ్డ మాజీ మంత్రి పరిటాల సునీత

ఆటోని పరిశీలిస్తున్న పరిటాల సునీత, ఆర్థిక సాయం చేస్తున్న పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా విష సంస్కృతికి తెరలేపారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని ముష్టికోవెల పంచాయితీలోని గువ్వల గోవిందంపల్లి గ్రామంలో ఆటో దహనం సంఘటనపై ఆమె ఆదివారం తీవ్రంగా స్పందించారు. గ్రామానికి చెందిన బిసి నాయకుడు కురుబ గోపాల్ ఆటోను గత రాత్రి గుర్తు తెలియని దుండగులు కాల్చి వేశారు. ఈ సంఘటన గోపాల్ ఇంటిలో లేని సమయంలో జరిగింది. తెల్లవారు జామున ఈ సంఘటనను గమనించిన బాధితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. శనివారం మాజీ మంత్రి పరిటాల సునీత పాదయాత్రలో గోపాల్ ఆటో వేసుకుని చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఈ సంఘటన జరిగినట్టు బాధితుడు వాపోయారు. వైసీపీ నాయకులే ఈ ఘటనకు పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత నియోజకవర్గ నేతలతో కలిసి గ్రామానికి వెళ్లి, కాలిపోయిన ఆటోను పరిశీలించారు. అనంతరం బాధితుల్ని అడిగి ఘటన ఎలా జరిగిందన్నది ఆరా తీశారు. అన్ని విషయాలు తెలుసుకుని ఆటో కొనుగోలు చేసేందుకు డౌన్ పేమెంట్ కింద 30వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగలేదన్నారు. కేవలం తనతో పాదయాత్రలో పాల్గొన్నారన్న కోసంతో ఇలాంటి ఘటనకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఈ సంఘటనకు ప్లాపడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, దండు ఓబులేసు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జననేత జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 21న రాప్తాడులో ప్రజా సంకల్ప సభ

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

- వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర రాప్తాడుకు చేరుకుని ఐదేళ్లయిన నేపథ్యంలో జగనన్న పుట్టినరోజు సందర్భంగా ప్రజా సంకల్ప సభ
- వెయ్యి మందితో రక్తదాన శిభిరం, వేలాది మందికి అన్నదానం
- వేలాదిగా తరలించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపు

అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర రాప్తాడుకు చేరుకుని ఐదేళ్లయిన నేపథ్యంలో ఆ రోజును గుర్తు చేసుకుంటూ ఈనెల 21న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిరోజు సందర్భంగా రాప్తాడు ప్రజా సంకల్ప సభ ఏర్పాటు చేయనున్నారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా అప్పట్లో రాప్తాడులో జరిగిన బహిరంగ సభ హైలెట్‌గా నిలిచింది. తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఉద్వేగభరితంగా చేసిన ప్రసంగం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాప్తాడు నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరిస్తామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత నాలుగు రిజర్వాయర్ల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. త్రాగు సాగు నీటి విషయాల్లో ఇచ్చిన మాట నెరవేర్చుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రజా సంకల్ప సభకు రాప్తాడు నియోజకవర్గం వేలాది మంది తరలిరావాలని ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు.

వెయ్యిమందితో రక్తదానం..!

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈనెల 21న రాప్తాడులో వెయ్యి మందితో రక్తదాన శిభిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

వేలాది మందికి అన్నదానం..!

.పేద బడుగు, బలహీన వర్గాల వారికి నేనున్నానంటూ భరోసానిస్తూసంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జననేత జగనన్న పుట్టిన రోజు సందర్భంగా రాప్తాడులో వేలాది మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

పక్క రాష్ట్రాలకు తరలుతున్న పశుగ్రాసం

- కౌలు రైతులను ఆదుకోండి

బొమ్మనహాళ్, డిసెంబర్ 18 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి పశుగ్రాసాన్ని కొంత మంది స్వార్థపరులు వారి స్వలాభాల కోసం పక్క రాష్ట్రాలకు తరలిస్తు లబ్ధి పొందుతున్నారని స్థానిక కౌలు రైతులు తెలిపారు. పశుగ్రాసం కొరత ఏర్పడుతుందని, అధికారులు అనుమతులు లేకుండా పక్క రాష్ట్రాలకు పశుగ్రాసం తరలించడం సరైంది కాదని స్థానికులు అంటున్నారు. సరిహద్దులో నియంత్రించాల్సిన అధికారులు చేతులెత్తేయడంతో అడ్డు అదుపు లేకుండా పశుగ్రాసం తరలి వెళ్తోందని ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి పశుగ్రాసం సరిహద్దులు దాటకుండా నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వరికోత మిషన్లు వచ్చిన తర్వాత పూర్తిగా పశుగ్రాసం కౌలు రైతులకు అందడం లేదని గతంలో అధికారులకు దరఖాస్తు చేసుకున్నామని, పశుగ్రాసాన్ని మండలంలో అందుబాటులో ఉండేలా నిల్వ ఉంచాలని కౌలు రైతులకు ప్రభుత్వం ఉచితంగా ఉంచాలన్నారు. పశుగ్రాసం కొరత వల్ల చాలా మంది పాలు ఇచ్చే పశువులను, గేదెలను అమ్ముకుంటున్నారని, మొక్క జొన్న పంట సైతం కొంత మంది స్వార్థపరులు రోల్ చేసి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుంటే పశుగ్రాసం సులభంగా అందుబాటులో ఉంటుందని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పశుగ్రాసం అందించాల్సిన ఘనత ప్రభుత్వంపై ఉందని సూచన ప్రాయంగా రైతులు అంటున్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మెట్టు తనయుడు విశ్వనాథ్‌రెడ్డి

ఆశీర్వదిస్తున్న ఐపసిసి చైర్మన్ మెట్టు తనయుడు

రాయదుర్గం, డిసెంబర్ 18 ప్రభాతవార్త : ఏపిఐఏసిసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ఆదివారం రాయదుర్గం నియోజకవర్గంలో జరిగిన పులు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్లు కలిసి కట్టుగా ఆనందంగా జీవించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాయదుర్గం మాజీ మున్సిపల్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, గుమ్మగట్ట జెడ్పిటిసి పిఎస్ మహేష్‌లతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ లీగ్‌పోటీలు ప్రారంభం

- సీయం జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు
- లీగ్ పోటీలను విజయవంతం చేయండి
- కాపు ప్రవీణ్‌రెడ్డి

కాపు ప్రవీణ్ రెడ్డి

రాయదుర్గం, డిసెంబర్ 18 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రాయదుర్గం పట్టణంలో భారీ వేడుకల్లో భాగంగా రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు యువనేత గ్రామీణ క్రీడా కారులను ఉత్తేజపరుస్తూ వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికి తీసి క్రీడా రంగంలో వారి అభ్యున్నతిని ఆకాంక్షించి నేడు రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి క్రీడా పోటీల్లో రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్‌ను ఘనంగా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కాపు ప్రవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలో భారీ ఎత్తున క్రీడా పోటీలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పోయిన ఏడాది క్రికెట్ ఆటకు సంబంధించి ఫైనల్ మ్యాచ్ లో తలపడ్డ గుమ్మగట్ట జ్జు వర్సెస్ కనేకల్ జట్టుకు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వీక్షించడానికి రాయదుర్గం నియోజకవర్గం లోని ప్రజలు, వైఎస్ఆర్‌సీపీ కుటుంబ సభ్యులు, రాయదుర్గం పట్ణ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లు పట్టణ కౌన్సిలర్, మండల జెడ్పిటిసిలు , మంల ఎంపిపిలు , మండల కన్వీనర్లు, గ్రామ సర్పంచులు, గ్రామ ఎంపిటిసిలు మంల కోఆప్షన్ మెంబర్లు, గ్రామ వార్డు మెంబర్లు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, గ్రామ పట్టణ బూత్ కన్వీనర్లు, గ్రామ పట్టణ వాలంటీర్లు వైఎస్ఆర్‌సీపీ అభిమానులు, నాయకులు, కాపు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

జగన్‌రెడ్డి పాలనలో పేదల బ్రతుకులు దుర్భరం-ఉమామహేశ్వరనాయుడు

"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" నిర్వహిస్తున్న ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం ప్రభాతవార్త : జగన్‌రెడ్డి పాలనలో పేదల కడుపునింపే అన్న క్యాంటీన్లు రద్దు చేసి, పేదల కడుపుకొట్టారని, తెలుగుదేశం పార్టీ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తే అడ్డుకుంటున్నారని, ఇటీవల మాచర్లలో వైకాపా గూండాలు దౌర్జన్యకాండ చేసి, భయోత్పాతాన్ని సృష్టించారని, అధికారపార్టీ పాలనలో ఎవరకి రక్షణ లేని పాలన సాగుతోందని టిడిపి ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు పేర్కొన్నారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తూర్పుకోడిపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అయన ఇంటింటి పర్యటన నిర్వహిస్తూ అధికారపార్టీ పాలన సాగిస్తున్న దౌర్యన్యకర పాలనపై, పేదలకు అందని సంక్షేమంపై పార్టీ ముద్రించిన కరపత్రాల అంశాలతో ప్రజాభిప్రాయన సేకరణ నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రజలు కూడా క్షేమంగా సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప, కామక్కపల్లి నాగరాజు,వివిధ గ్రామా ల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవీరమ్మకాలనీలో నూతన చర్చి ప్రారంభోత్సవం

నూతన చర్చి ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తున్న జిల్లా ఫాస్టర్ల సంఘం అధ్యక్షులు నాగరాజు

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త : పట్టణంలోని దేవీరమ్మకాలనీలో విజయగ్లోరి మినిస్ట్రీస్ నూతన చర్చిని జిల్లా ఫాస్టర్ల సంఘం అధ్యక్షులు నాగరాజు ప్రారంభోత్సవం చేసారు. రాజశేఖర్‌చౌదరి శిలాఫలకాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా సువార్తికుడు కిశోర్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏసుప్రభువు ప్రవచించిన సువార్తను జగద్విదితం చేసి, సమాజంలో మంచిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయగ్లోరి మినిస్ట్రీస్ విజయకుమారి, విల్సన్, జాన్సన్‌బాబు, సెలీనాచౌదరి, జాన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి పట్టిన ఖర్మ వైకాపా

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

హిందూపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త : రాష్ట్రానికి పట్టిన ఖర్మ వైసిపి పార్టీ అధికారంలోకి రావడమని తెలుగుదేశంపార్టీ నాయకులు మండిపడ్డారు. ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కిరి కెర పంచాయతీలో వంద మంది ఓటర్లకు ఒక సభ్యుడిని ఎంపిక కార్యక్రమంలో భాగంగా వంద మందిని ఎన్నుకున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేవిధంగా వారు పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కిరికెర మాజీ సర్పంచు రాము, మాజీ ఎంపిటిసి అంజి, ప్రకాష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

96 మద్యం ప్యాకెట్లు స్వాధీనం

చిలమత్తూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త : మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద సెబ్ అధికారులు వాహనాల తనిఖీ చేస్తుండగా వెంకటాపురం గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న 96 మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు కొడికొండ సెబ్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశులు, కానిస్టేబుల్ నాగరాజు, జవహర్ పాల్గొన్నారు.

పట్టుబడిన మద్యాన్ని చూపుతున్న దృశ్యం

మూర్ఛవ్యాధి వైద్యశిబిరం

హిందూపురం టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పట్ట ణంలోని ఆల్‌వి లాల్ పాఠశాలలో ఆదివారం మూర్ఛ వ్యాధి వైద్యశిబి రాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇటి ంా వ మ్మా ర్తి రోగులను పరీక్షించి రెండు నెలలకు సరిపడా మందులను అందచేశారు. మూర్ఛవ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన రోగులకు వివరించారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులతో ఉపాధ్యాయులు

పరిగి, డిసెంబర్ 18 ప్రభాతవార్త : చిన్మయమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత పఠన పోటీల్లో కొడిగెనహళ్లి గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పోటీల్లో 19 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా అందులో గురుకుల పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ బాబు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో, ప్రశంసా పత్రంతో పాటు భగవద్గీత పుస్తకాలను అందచేసినట్లు ఆయన తెలిపారు.

రూ.5కోట్లతో అడుగడునా అభివృద్ధి చేశాం

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి

కళ్యాణదుర్గం ప్రభాతవార్త : కంబదూరు మండలంలో రూర్బన్ పథకం కింద సిసి రోడ్డు, డ్రైనేజిలు, అడుగడుగునా ఇతర అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ, గ్రామాన అభివృద్ధి చేశామని, అధికారపార్టీ పాలనలో ఏం అభివృద్ధి చేశారో వైకాపా నాయకులు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరిలు సవాలు చేసారు. అదివారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో మండల కన్వీనర్ శివన్న అధ్వర్యంలో "ఇదేంఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి తమ ప్రభుత్వహయాంలో సాగిన అభివృద్ధిని వివరిస్తూ, అధికారపార్టీ పాలనలో అటకెక్కిన ప్రజాభివృద్ధిని ప్రజలకు వివరించారు. పార్టీ పంపిన కరపత్రాలలోని అంశాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తూ తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రానికి ఎంత అవసరం ముందే వివరించారు. ఒకసారి ఛాన్స్‌తో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగుతోందని, మరోఛాన్సు ఇవ్వకుండా సమర్థుడైన చంద్రబాబునాయుడుకు అవకాశమిస్తే రాష్ట్రంలో ఏర్పడిన పాలనా సంక్షోభాన్ని నివారించి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తారని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున,వై.పి.రమేష్; పాపంపల్లి రామాంజనేయులు, శివశంకర్, కొల్లాపురి, రాష్ట్ర రైతు కార్యదర్శి లక్ష్మినారాయణ, అవుల తిప్పేస్వామి, శ్రీరాములు, దండా వెంకటేశులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా గోడ.. ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

రోడ్డుకు అడ్డంగాకట్టిన గోడను చూపుతున్న గ్రామస్తులు

గుడిబండ, డిసెంబర్ 18 ప్రభాతవార్త : మండల పరిధిలోని దాసరపల్లి గ్రామంలో బిసి కాలనీలోకి వెళ్లే సిమెంట్ రోడ్డుకు అడ్డంగా గోడ కట్టేశారు. ఈ క్రమంలో గ్రామ ప్రజలు వాట్లాడుతూ.. గ్రామంలోని ఒక కుటుంబం ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డుకు అడ్డంగా గోడ కట్టారని,డ్రైనేజీ వ్యవస్థ లేకుండాచేశారని దీని వల్ల దాదాపు యాభై కుటుంబాలకు దారి లేకుండా తీవ్ర అవస్థలు పడుతున్నారని ఒక వ్యక్తి గ్రామంలోకి ప్రజలు వెల్లడానికి దారి లేకుండా చేశాడన్నారు. ఈ విషయంపై మండల అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దారి చూపడానికి చొరవ తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోరన్న, బాలున్న, చిత్తన్న,జంపన్న, చిత్తనగిరియప్ప, లక్ష్మమ్మ, శివలింగమ్మ, చిత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

కురుబ మండల కమిటీ ఎన్నిక

కురుబసంఘం కమిటీల ఎన్నిక దృశ్యం

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త : పట్టణంలో భక్త కనకదాసు గుడిలో కురుబ నాయకులు సమావేశమై మండల కురుబ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, ఈ కమిటీల ద్వారా కురుబలను ఏకతాటిపై నిలపడానికి వీలుంటుందన్నారు. కురుబలు ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా రాణించడమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. నూతన మండల కమిటీ అధ్యక్షులుగా బ్రాహ్మణపల్లి కిష్టప్ప, గౌరవ అధ్యక్షులుగా రమేష్, కార్యదర్శిగా గోవర్ధన్‌కుమార్, కోశాధికారిగా ప్రభాకర్, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివానంద, శ్రీనివాసులు, రంగనాథ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కాల్చిన దుండగులను శిక్షించాలి : రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లిలో కురుబ సోదరుడు గోపాల్ ఆటోలు కాల్చివేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, కురుబ సంఘం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు ఆదివారం మాట్లాడుతూ, చెన్నేకొత్తపల్లి మండలం గువ్వలగొంది గ్రామానికి చెంది గోపాల్ మాజీ మంత్రి పరిటాల సునీత పాదయాత్రలో శనివారం పాల్గొన్నాడన్నారు. కొందరు దుండగులు ఆటోని కాల్చివేశారని, ఆటోనే నమ్ముకొని జీవిస్తున్న అతనికి ప్రభుత్వం ఆదుకోవాలని, దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామకోటి ఆదినారాయణ, శివానంద, మండల కమిటీ అధ్యక్షుడు కిష్టప్ప, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సును ఢీకొన్న ద్విచక్రవాహనం

ఆర్‌టిసి బస్సుక్రిందకు దూసుకెళ్ళిన ద్విచక్రవాహనం దృశ్యం

కొత్తచెరువు, డిసెంబర్ 18, ప్రభాతవార్త : మండల సమీపంలో నాగుల కనుమ వద్ద ఆర్‌టిసి బస్సును ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనచోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పుట్టపర్తికి చెందని నరసింహులు, వెంకటరమణ, హరి అను ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంలో కొత్తచెరువు నుండి పుట్టపర్తికి వెళుతుండగా, పుట్టపర్తి నుండి అనంతపురం వైపుకు వెళుతున్న ఆర్‌టిసి బస్సును నాగుల కనుమ వద్ద ఢీకొనడంతో ద్విచక్రవాహనం బస్సు క్రిందకు దూసుకెళ్ళింది. అదృష్టవశాత్తు అందులో ప్రయాణిస్తున్న వారు ప్రక్కకు పడుపోగా, ఆర్‌టిసి డ్రైవర్ చాకచక్యంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో గాయాలపాలైన వారిని ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్ళినట్లు స్థానికులు తెలియజేశారు.

గాయపడ్డ క్షతగాత్రులు

ఘనంగా సామూహిక వివాహాలు

-నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఆర్.జె.రత్నాకర్

కొత్తచెరువు, డిసెంబర్ 18, ప్రభాతవార్త : మండల పరిధిలో చెన్నకేశవ పురం గ్రామంలో శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి సన్నిధిలో పుట్టపర్తికి చెందిన శ్రీ సత్యసాయి భక్తులు అనిల్‌పటేల్, చల్లా సాయికృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేకంగా అలంకరించబడిన పెళ్ళి మండపంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య 31 జంటలకు సామూహిక వివాహాలను ఘనంగా నిర్వహించారు. ఈ సామూహిక వివాహ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే సామూహిక వివాహాలు నిర్వహిస్తున్న అనిల్‌పటేల్, చట్టా సాయికృష్ణలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు పట్టువస్త్రాలు, తాళిబోట్టు, గృహోపకరణ వస్తువులను వారికి అందజేశారు. తరువాత సాంప్రదాయబద్ధంగా వేదపండితులు, పురోతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రోచ్చారణల మధ్య వధువు మెడలో వరులచే మంగళసూత్రధారణలు గావించారు. సామూహిక వివాహాలు కార్యక్రమాన్ని తిలకించడానికి వధూవరుల బంధువులు, చుట్టు ప్రక్కల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అక్కడకు విచ్చేసిన వారికి భోజన సౌకర్యం కల్పించారు.

సామూహిక వివాహాల దృశ్యం

సమగ్ర శిక్ష పోస్టులకు నేడు ఇంటర్వ్యూలు

కొత్తచెరువు,డిసెంబర్ 18, ప్రభాతవార్త : శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్షలో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ 9 పోస్టులకు ఈ నెల 06న నోటిఫికేషన్ విడుదల కావడం విదితమే. ఈ పోస్టులకు 38 మంది అభ్యర్థులు అర్హత సాధించడం జరిగింది. ఈ అర్హత సాధించిన వారికి ఈ నెల 19వ తేది సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మధ్యాహ్నం 03:00 గంటలకు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని శ్రీసత్యసాయి జిల్లా విద్యాధికారి యు.మీనాక్షి మరియు ఎపి సమగ్రశిక్ష అదనపు సమన్వయ కర్త ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్రశిక్ష పోస్టుల ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులవివరాలను వెబ్‌సైట్ నందు ప్రదర్శించడం జరుగుతుందని, కావున సమగ్రశిక్షపోస్టులకు అర్హతసాధించిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో ఒటిగంటలోపు హాజరు కావాలని కోరారు.

వైకాపా ఎమ్మెల్యే అవినీతి ప్రశ్నించని తేదేపా ఇన్‌చార్జ్

టీడీపీ మడకశిర ఇన్‌చార్జ్ ఈరన్న

గుడిబండ, డిసెంబర్ 18 ప్రభాతవార్త : మడకశిర నియోజకవర్గం రాజకీయాల్లో ఎన్నడూ లేని విధంగా ఈసారి రాజకీయాలు వేడెక్కాయి. ఇటు అధికార పక్షం అటు ప్రతిపక్షంలో గ్రూపు రాజకీయాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి గతంలో మడకశిరలో ఏ ఎమ్మెల్యే చవిచూడని అసమ్మతిని మూటగట్టుకున్నారు. ఇదిలా ఉండగా తెలుగు దేశంపార్టీలో గతంలో లేని విధంగా గ్రూపురాజకీయాలతో తెలుగు తమ్ముళ్లు అయోమయ స్థితిలో ఉన్నారు. ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పార్టీ నాయకులు నిలదీస్తున్నారు. కానీ మడకశిరలో మాత్రం స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి ఎన్ని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నా తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఈరన్న ఒక్కమాట కూడా అనకపోవడంతో తెలుగు దేశం పార్టీ శ్రేణులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

తెదేపా ప్రభుత్వ పాలన ప్రజా సంక్షేమానికి సంకేతాలు....

- ఒక్క అవకాశం అన్న వైకాపా పాలన ప్రజా సంక్షోభానికి సంకేతాలు...
- టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్

కార్యక్రమంలో భాగంగా మొలకలపెంట గ్రామంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ తదితరులు.

గుంతకల్లు, డిసెంబర్ 18 ప్రభాతవార్త : రాష్ట్రంలో రామ రాజ్య పాలనగా దిశగా చంద్రన్న నేతృత్వంలో టిడిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి సంకేతాలుగా ఉన్న తరుణంలో నాడు ఒక్క అవకాశమంటూ ప్రజలను మభ్యపెట్టి వైకాపా ప్రభుత్వ పాలన నేటి వరకు సంక్షోభానికి సంకేతాలుగా ఉందన్న సత్యాన్ని గుర్తించి ఇప్పటికైనా ప్రజలు మేల్కొనాలని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. తెదేపా రాష్ట్ర కమిటీ అధినేత చంద్రబాబు ఆదేశాల ఉత్తుర్వుల మేరకు చేపట్టిన " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని మొలకలపెంట పంచాయితీ గ్రామాలలో ఆయన పర్యటించి ఇంటింటికి వెళుతూ తెదేపా చంద్రన్న పాలన పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటా ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న వైకాపా ప్రభుత్వ పనితీరులోని అక్రమాలు, అవినీతి, ఆక్రమణల అన్యాయాలతో కూడిన రాక్షసపాలన పట్ల అవగాహన కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి మరో తుగ్లక్‌ను తలపిస్తుండటం శోచనీయమని ప్రచారం సాగించారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని వైకాపా పాలనలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వారిని ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రామరాజ్యం పాలనగా తెలుగుదేశంను స్వాగతిస్తూ రాష్ట్రంలో అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమాలకు సాధ్యమౌతుందన్న సత్యాన్ని గుర్తించి రానున్న ఎన్నికల సమరంలో అఖండ మెజార్టీతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెదేపా ప్రభుత్వం ఏర్పాటులో పౌరులుగా అవకాశం కల్పించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.పవన్‌కుమార్‌గౌడ్, ఆర్.అనిల్‌కుమార్‌గౌడ్‌లతో పాటు టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో గాయపడ్డ యువకుడు... సంఘటనలో ఓ వృద్ధుడు మృతి....

- విధినిర్వహణలో అమాయకత, అనుభవరాహిత్య తీరులో వైద్యుడు...?

గుంతకల్లు, డిసెంబర్ 18 ప్రభాతవార్త : గుంతకల్లు - గుత్తి రహదారిలోని పట్టణశివారులో గల కల్వరీ టెంపుల్ వద్ద విద్యుత్‌షాక్‌తో ఓ యువకుడు తీవ్రంగా గాయపడి అక్కడనే ఉన్న ఓ వృద్ధుడిపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబందించి స్థానికుల కథనం మేరకు... ఈ నెల 25వ తేదీ క్రిస్మస్ పండువ వేడుకలను సందర్భంగా కల్వరీ టెంపుల్‌ను విద్యుత్ వెలుగులతో పాటు పలు జెండాలతో అలంకరణ గావించే చర్యలలో భాగ ంగా పట్టణానికి చెందిన 24యేళ్ల రామాంజినేయులు అనే యువకుడు ఓ జెండాలను నాటే చర్యలకు ఉపక్రమించాడన్నారు. కాగా ప్రమాదవశాత్తు ఆ ప్రదేశంలో ఉన్న విద్యుత్ తీగల నుండి విద్యుత్ సరఫరా కావడంతో కొంత మేర ఎత్తున జెండాలను అమర్చుతున్న సదరు యువకుడు కిందపడ్డాడన్నారు. ఈ సంఘటనలో కర్నాటక రాష్ట్రం బళ్లారి ప్రాంతంకు చెందిన సుంకప్ప (55), భార్య అంజినమ్మలు అనే ఓ వృద్ధ దంపతులు అక్కడనే నిల్చుని ఉండగా అకస్మాత్తుగా ఆ యువకుడు ఆ వృద్ధుడుపై పడగానే కిందకు ఇరువురు వాలిపోయారు. సంఘటనను గుర్తించిన స్థానికులు ఓ వాహనంలో వృద్ధుడిని గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్య బృందం పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇదిలా ఉండగా జరిగిన సంఘటన పట్ల ఆసుపత్రిలో నూతనంగా విధులను నిర్వహిస్తున్న డ్యూటీ డాక్టర్ అమాయకపు అనుభ

నగరంలో 39వ డివిజన్‌లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రంలోని దృశ్యాలు

అనంతపురం అర్బన్,
డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఆదివారం నగరంలో 39వ డివిజన్ లక్ష్మినగర్‌లో క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆది నారాయణ యూనిట్ ఇన్‌చార్జ్ చేపల హరి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు బ్రాకర్‌చౌదరి హాజరై ఇంటింటా తిరుగుతూ గతంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మీరు శాసన సభ్యులుగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో మసీదుకు నిధులు ఇచ్చారు. ఆ తర్వాత ఇక్కడ ముస్లిం మేయరు వున్నా కూడా మాకు ఏ మాత్రం ఉప యోగం లేద్దన్నారు. కేవలం అతను అనంత వెంకటరామిరెడ్డికి ఒక రబ్బరు స్టాంపుగా మాత్రమే ఉన్నాడు. మేము ఒక్క అవకాశం ఇవ్వమంటే రాజశే ఖ ర్‌రెడ్డి బాటలోనే పనిచేస్తాడు అని నమ్మి ఓటు వేసి మోసపోయాం.. ఇప్పుడు ఆ ఖర్మ అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో నగర అధ్యక్షులు మారు తికుమార్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మురళీ, డాక్టర్ సెల్, రాష్ట్ర కార్యదర్శి డా. పి.ఎం.లక్ష్మిప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారా యణ, స్వామియాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, జిల్లా టిఎన్‌టి యుసి అధ్యక్షులు వెంకటే ష్‌గౌ డ్, నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డి, మాజీ కార్పోరేటర్ సరల, రాష్ట్ర నాయకులు కూచిహరి, గుర్రం నాగభూషణ, షణ్ముఖ ముక్తియార్, హసీనా రాయల్ రఘు బొమ్మి నేని శివ, వెంకటేష్, బుజ్జి ఈడిగ మారుతి గౌడ్, శ్రీనివాస్‌చౌదరి, బోయ రాము, చిర్రోళ్ల రామాంజి, కుళ్లాయప్ప, సుధాకర్‌నాయుడు, వసుంధర, కృష్ణవేణి, దేవి, గౌసియ, చల్లా పద్మవతమ్మ, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, కవిత, వడ్డే పరుశురాం, బెస్తశం కర్, బెస్త వెంకటేష్, సౌకత్ వడ్డే మురళీ చలం తదితరులు పాల్గొన్నారు.

జువైనల్ జస్టిస్ కమిటీ ఆదేశాలు ఉపసంహరించుకోవాలి
- పిడిఎస్‌యూ నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ విద్యా సంస్థల్లో హైకోర్టు జువైనల్ జస్టిస్ కమిటీ ఆదేశాలను ఉపసంహరించుకోవాలని అనంతపురం జిల్లా పిడిఎస్‌యూ ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్రప్రసాద్ ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన ఆశ్రమ గురుకుల విద్యా సంస్థల్లో గేటు వరకే అనుమతి ఇతరుల ప్రవేశంపై నిషేదం ఉన్నతాధికారుల అనుమతి అనేది సరైనదికాదన్నారు. కేవలం ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు మాత్రమే అనుమతి అనేది ప్రభుత్వ దురా మ్మార్గపు చర్య అన్నారు. ప్రభుత్వం గిరిజన ఆశ్రమ గురుకుల విద్యా సంస్థల్లో మౌలిక వసతులు నాణ్యమైన భోజనం కల్పించకుండా అన్యాయం చేస్తోందన్నారు. ఈ అన్యాయంపై విద్యార్థులకు సరైన సమయానికి పుస్తకాలు ఉపాధ్యాయులను తరగతి వసతి గదులను మరుగుదొడ్లను లైట్లు ఫ్యాన్లు పెట్టెలు, మంచి నీరు, నాణ్యమైన భోజనం వంటి సౌకర్యాలను కల్పించాలని ప్రశ్నించే విద్యార్థి సంఘాల గొంతు కలకు అడ్డుపడుతూ అన్యాయం చేసే ప్రభుత్వాలను సమర్థించే విధంగా హైకోర్టు జువైనల్ జస్టిస్ కమిటీ ఆదేశాలు ఉన్నాయన్నారు. కావున ఈ ఆదేశాలను ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఓపన్‌యూనివర్సిటీ 40 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు

ఓపన్‌యూనివర్సిటీ 40 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

.డా.బిఆర్.అంబేద్కర్ ఓ పెన్ యూనివర్సిటీ మహిళా అభ్యసన సహాయ కేంద్రం (నగరపాలక సంస్థ కార్యాలయం పక్కన) ఓపెన్ యూనివర్సిటీ స్థాపించి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా 40వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా అభ్య సన సహాయ కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.లక్ష్మిరంగయ్య వేడుకకు హాజరైన విద్యారులకు అంబేద్కర్‌ఓపెన్ యూనివర్సిటీ నా జీవితం అనే అంశంపైన వ్యాసరచన నిర్వహించారు. ఈ వార్షికోత్సవమునకు కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ, సహాయ కేంద్రం కోఆర్డినే టర్ ఎస్.లక్ష్మిరంగయ్య, ఎం.రాధ తదితర సిబ్బంది కలిసి ఘనంగా నిర్వహించారు.

ఎస్ఎస్‌బిఎన్, ఎన్‌సిసి వాలంటీర్ల క్లాప్ ర్యాలీ

క్లాప్ ర్యాలీని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురంలోని విద్యకు తలమానికమైన ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు విభాగాలు ఎన్‌సిసి వాలంటీర్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్లీన్ ఆంధ్ర ప్రదేశ్‌లో భాగంగా అనంతపురం నగర పాలక సంస్థ వారు సంయుక్త నిర్వహణలో ఆదివారం 18/12/2022 రోజున నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఒక్క అడుగు స్వచ్ఛ తవైపు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం అంటూ రోగాలను పారదోలుదాం అంటూ నినాదాలు ఇస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్, వి.రమాదేవి, అనంతపురం నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్స్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, కమిషనర్ భాగ్యలక్ష్మి, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ అంజలి, మున్సిపల్ అధికారులు సిబ్బంది, పుర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అన్నను హత్యచేసిన తమ్ముడు

హత్యకు గురైన మారుతి

బుక్కరాయసముద్రం, డిశంబర్ 18 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పోలీసుస్టేషన్ పరిధిలోని దండువారి పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ లో అన్నసాకే మారుతి(30) తమ్ముడుసాకే లోక్‌నాథ్ కత్తితో గొంతుకోసి దారుణ హత్యచేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. దండువా రిపల్లి గ్రామానికి చెందిన సాకే పుల్లన్న కుఇద్దరు కుమారులు వారు వృత్తి నిత్యం బేల్దారి పనిచేసుకుంటు జీవనం సాగించేవారు.ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో ఇద్దరు మద్యం సేవించి మాట మాట పెరిగి ఘర్షణకు దిగారు ఆవేశంలో అన్న మారుతిని తమ్ముడు లోక్‌నాథ్ కత్తితీసు కొని గొంతు కోశాడు. బందువులు గమనించి 108 వాహణం ద్వారా అనంతపురం ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు పరిక్షించి మృతిచెందారని నిర్ధారించారు.మృతునికి భార్య గాయిత్రి 7సంవత్సరాల కూతురు,4 సంవత్సరాల కూ మారుడు ఉన్నారు.పోలీసులు కేసు దర్యాప్తు చేయుచున్నారు.

పుట్టపర్తి వైసిపి సభ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి) 2024లో జరగనున్న ఎన్నికల్లో 50 వేల మెజారిటీ గెలుపే లక్ష్యమని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. లేనిపక్షంలో తాను రాజకీయాలను వదులుకుంటానని, 2009లో మహనేత వైఎస్ఆర్ మరణానంతరం అప్పటి కాంగ్రెస్ ఆయన కుటుంబంపై కక్షసాధించి ందన్నారు. నమ్ముకున్న వారి కోసం కాంగ్రెస్ పార్టీ కుట్రలకు బలైన కుటుంబం వైఎస్ఆర్ కుటుంబం అన్నారు. 2014లో తాను హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడి ఓడిపోవడం జరిగిందని, అయినా అప్పటి నుడి ప్రజలకు అండగా నిలబడి సేవలందించానన్నారు. తమ అధినేత జగన్ బాటలో నడచి 2019లో సుమారు 33 వేల ఓట్లకుపై గా మెజారిటీతో గెలుపొందడం జరిగిందని, శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటుకు, 193 చెరువులకు కృష్ణాజలాలతో నింపేందుకు పుట్టపర్తి నియోజకవర్గం మీదుగా నాలుగు వరుసల రహదారి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రావడానికి తనవంతుగా కృషి చేశాన న్నారు. కార్యకర్తలు, నాయకుల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు ఉండడం సహజమని, కుటుంబ సమస్యలుగా వాటిని భావించి పరిష్కరించుకుంటామన్నారు. వాటిని పరిష్కరించుకొని వైసిపి శ్రేణులను సంతృప్తిపరుస్తామని, 2019లో మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు గెలు పొందడం జరిగిందన్నారు. అదే స్థానంలో నేడు పెద్ది రెడ్డి రామచం ద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో 14కు 14 స్థానాలు గెలిచి జగనన్నకు 175 స్తానాలు గెలిపిద్దామని, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లా ఏఆర్పటుకు ఎన్‌హెచ్ 342, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేసిన కృషిని మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే శంకర్‌నారా యణ, జడ్పి చైర్‌పర్సన్ బోయగిరిజమ్మ తదితరులు కొనియాడారు.

రజక వృత్తిదారులకు సామాజిక భద్రత కల్పించాలి
- రజక వృత్తి దారుల సంఘం కన్వీనర్ సి.నాగభూషణం అనంతపురం

మాట్లాడుతున్న రజక వృత్తిదారుల సంఘం నాయకులు

కార్యక్రమానికి హాజరైన రజక వృత్తి దారుల సంఘంనేతలు

అర్బన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

రజక వృత్తిదారుల నగర విస్తృత స్థాయి సమావేశం గణేనాయక్ భవనంలో మధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నగర రజక వృత్తిదారుల కన్వీనర్ నాగభూషణం మాట్లాడుతూ.. రజక వృత్తి చేసుకున్నటువంటి వారి పట్ల ఈ మధ్య కాలంలో దాడులు విపరీతంగా పెరిగాయని తెలిపారు. అదే విధంగా నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగి ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. కరెంటు చార్జీలు, ఇస్త్రీ పెట్టెలకు వాడే బొగ్గు ధరలు పెరిగాయని, కావునప్రభుత్వం రజకులకు ఉచిత కరెంటు ఇవ్వాలని తెలిపారు. అదే విధంగా నగరంలో నివసిస్తున్నటువంటి రజకులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. వీటితోపాటు నగరానికి దగ్గరలోనే దోబిగాట్లను నిర్మిం చాలని కోరారు. బిసి కార్పోరేషన్ ద్వారా రజకులకు ఉపయోగపడే టువంటి పనిముట్లను సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు రామిరెడ్డి, రజక సంఘం నాయకులు రామాంజి, రాము, దేవా, చింతలప్ప, వెంకటేష్, వీరా, శీను, రాము తదితరులు పాల్గొన్నారు.

5వ రోజు జనసేన శ్రమదానం
- శిథిలమైన గుంతల రహదారులకు మరమ్మతులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 18

శ్రమదానంతో రోడ్డును బాగు చేస్తున్న జనసేన నాయకులు

ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో అనంతపురం జిల్లా అధ్యక్షులు , అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రమదానం ద్వారా గుంతలు పడ్డ రహదారుల మరమ్మతు కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. 5వ రోజు ఆదివారం అనంత అర్బన్ నియోజ కవర్గం పరిధిలోని 50వ డివిజన్, సైపుల్లా బ్రిడ్జి ఇరువైపుల, శ్రీ కంఠం సర్కిల్ , సూర్యనగర్‌లోని మెయిన్ రోడ్డు ప్రాంతాలలో శిథిలమైన రహదా రులకు జనసేన నాయకులు కంకర పొడి సిమెంట్‌వేసి గోతులను పూడ్చి చదు ను చేశారు. సంవత్సరాల తరబడి ఉంతలు పడ్డ రోడ్డుపై ప్రయాణం చేయ లేక ఇబ్బంది పడ్డామని, ఫోన్ చేసిన 24 గంటల్లోనే జనసేన నాయకులు స్పందించి రహదారులు బాగు చేయడం పట్ల స్తానికులు, ఆర్టిసి బస్సు డ్రైవ ర్లు, వాహన దారులు అధినేత పవన్ కళ్యాణ్‌కు, టిసి వరుణ్‌కు అభినందన లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి అవుకు విజయ్‌కుమార్, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, దరాజ్‌బాషా, నగర కార్యదర్శిలు విశ్వనాథ్, మురళీ, సంపత , నెట్టికంటి హరీష్, పవన్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్‌కుమార్; నాయకులు పవనిజం రాజు, శ్రీనివాస్, వడ్డే వెంకటేష్, నజీమ్, హిద్దు, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 21, 22 తేదీల్లో బళ్లారి ఉత్సవం ఆచరణ
- ఘనంగా జరపాలని జిల్లా మంత్రి బి.శ్రీరాములు అధికారులకు సూచన

జిల్లాధికారి కార్యాలయంలో అధికారుల సభలో ప్రసంగిస్తున్న జిల్లా మంత్రి బి.శ్రీరాములు

బళ్లారి, డిశంబర్18, ప్రభాతవార్త ; బళ్లారి జిల్లా విభజన అనంతరం మొదటిసారిగా బళ్లారి ఉత్సవాన్ని జనవరి 21, 22వ తేదీల్లో అత్యంత ఘనంగా ఆచరించాలని రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు తెలిపారు. జిల్లాధికారి కార్యాలయంలో అధికారుల సభలో పాల్గొని ప్రసంగించారు. బళ్లారి ఉత్సవాన్ని ఆచరించేందుకు ఆయా ప్రభు త్వశాఖల అధి కారులు ఉత్సవాలకు సంబంధించి ఒక్కో బాధ్యతను తీసుకొని ఆ ప్రకారంగా ఉత్సవం ఆచరణకు చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. హంపీ ఉత్సవం మాదిరిగా బళ్లారి జిల్లాలో బళ్లారి ఉత్సవాన్ని రెండు రోజులపాటు నగరంలోని మున్సిపల్ కాలేజీ మైదానంలో అత్యంత ఘనంగా ఆచరించడం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం నేతృత్వంలో బళ్లారి ఉత్సవం జరుగుతుందని, రెండు రోజులపాటు జరిగే బళ్లారి ఉత్సవంలో సంగీత, నృత్య, సాంస్కృతిక కళా ప్రదర్శనలతో పాటు కుస్తీ పోటీలు, ఇతర గ్రామీణ క్రీడా పోటీలను హంపీ ఉత్సవంలో ఉండేలా చూడాలని మంత్రి సభలో అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో జనవరి మొదటి వారం నుంచే ఆయా స్కూళ్లు, కాలేజీల్లో క్విజ్, వ్యాసరచన పోటీలు, వక్తృత్వపు పోటీలను ఏర్పాటు చేయాలని స్థానిక కళాకారులతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు చెందిన కళాబృందాలను బళ్లారి ఉత్సవం ప్రదర్శనలో పాల్గొనేలా చూడాలని, అవసరమైతే పొరుగు రాష్ట్రాల నుంచి కళాకారులను కూడా ఆహ్వానించాలని జిల్లా మంత్రి అధికారులకు సూచించారు. జిల్లాధికారి పవన్‌కుమార్‌మాలపాటి మాట్లాడుతూ బళ్లారి ఉత్సవం నేపథ్యంలో జిల్లా ఉద్యానవనశాఖ నేపథ్యంలో నూతన జిల్లా పాలనాభవనంలో కళాపుష్ప ప్రదర్శన, బళ్లారి మహానగరపాలికె ఆధ్వర్యంలో పరుగుపందెం పోటీలు, గాలిపటాలు ఎగరవేసే పోటీలు, వాటర్ స్పోర్ట్స్, రంగవల్లుల పోటీలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బళ్లారి ఉత్సవం ప్రధాన ఆకర్షణగా లేజర్‌షో ప్రధాన ఆకర్షణగా ఉంటుందని, గ్రామీణ ప్రాంతాలను కళ్లకు కట్టినట్లుగా చూపించే విధంగా ఎడ్లబండ్ల ఉత్సవం, మహిళల కొరకు ప్రత్యేక ఉత్సవంతో పాటు వివిధ క్రీడలను జిల్లా యంత్రాంగం నిర్వహిస్తుందని తెలిపారు. బళ్లారి నగరం నడిబొడ్డున గల బళ్లారి కోటకు వివిధ రంగుల్లో ఆకర్షణగా లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయబడుతుందని, యువకులకు సంబంధించి వివిధ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు, రెండు, మూడు రోజుల్లో వాటికి సంబంధించిన వివరాలను తెలుపుతామని చెప్పారు. సభలో జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్‌లు, బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్రలు పలు సూచనలు చేశారు. సభలో బుడా అధ్యక్షుడు మారుతిప్రసాద్, జెడ్పీ సీఈఓ లింగమూర్తి, అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌కుమార్, ఏడీసీ మంజునాథ్, ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారి రూపిందర్‌కౌర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుట్రదారుడు చంద్రబాబు... మాట తప్పనోడు జగన్మోహన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి) అన్నారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించి ఈ మ్యానిఫెస్టో తయారు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు తన మ్యానిఫెస్టోను కనుమరుగు చేస్తే సిఎం జగన్ వైసిపి నవరత్నాల మ్యానిఫెస్టోను ప్రతి కార్యాలయంలో ఉంచారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 97 శాతం అమలు చేసిన ఏకైక వ్యక్తి ప్రపంచంలో ఎవరైనా ఉన్నారంటే అది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినే అన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన అందిస్తున్నారన్నారు. కరోన విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజా సంక్షేమ పాలన అందించాడన్నారు. కార్పోరేట్ తరహా విద్యకో సం వేలకోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ఆంగ్ల విద్య, అమ్మఒడి, వసతి దీవెన వంటి పథకాలతో విద్యలో సమూల మార్పులు తీసుకువస్తున్నా డన్నారు. 26 జిల్లాలకు 26 మెడికల్ కళాశాలల ఏర్పాటు, 40 వేల డాక్టరు పోస్టుల నియామకం, గ్రామ సచివాలయ వ్యవస్థద్వారా ప్రజల వద్దకేపాలన వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుడుతున్న ముఖ్యమంత్రి జగన్‌ను తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పార్టీ క్యాడర్‌లో ఉన్న అసంతృప్తి వాస్తవమేనన్నారు. అందరికీ న్యాయం జరిగే సమయం ముందుందన్నారు. 2024లో మరో మారు సిఎం జగనన్న కావాలని, రాష్ట్రంలో 175 స్థానాలు, ఉమ్మడి జిల్లాలో 14 స్థానాలలో గెలుపుకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి కోరారు.

పోలీసుల వలయంలో పుట్టపర్తి... శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో రాష్ట్ర పంచాయతీరాజ్, భూగర్భగనులు, విద్యుత్ శాఖా మంత్రి పెద్ది రెడ్డిరామచంద్రారెడ్డి పర్యటనను పురస్కరించుకొని భారీ బందోబస్తుతో పుట్టపర్తి పట్టణం పోలీసుల వలయంలోకి వెళ్ళింది. శనివారం పెనుకొండలో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని ఆదివారం సర్వసభ్య సమావేశం నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును కట్టుదిట్టం చేశారు. సమావేశం జరిగే ప్రాంతంలో ఎమ్మెల్యే ఇంటి వద్దనే ప్రత్యేక బలగాలను మొహరించారు.

రాజ్యాంగ స్ఫూర్తిగా జస్టిస్ చిన్నపరెడ్డి తీర్పులు

(మొదటి పేజీ తరువాయి)మంది విద్యార్థినిలు విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొనడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. అదే విధంగా ఉద్యోగాలు పొందే సమయంలో వారు ఏ బ్యాగ్‌గ్రౌండ్ నుంచి వచ్చారన్నది పోలీసు విచారణలో చూసి ఉద్యోగం ఇవ్వడం సరైంది కాదని జస్టిస్ చిన్నపరెడ్డి ఇచ్చిన తీర్పు ప్రధానంగా నిలిచిందని గుర్తు చేశారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు అంటూ తీసుకొచ్చిన విధానాన్ని ఆయన తప్పు బట్టారు. సామాజి కంగా, విద్య పరంగా వెనుకబడిన వారిని దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్లు తీసుకురావడం జరిగిందన్నారు. అందుకు విరుద్ధంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను చేర్చి రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పడం సరైందికాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ పోవడం వల్ల రిజర్వేషన్ వర్గాలకు నష్టం జరుగుతోందన్నారు. ప్రధాన న్యాయమూర్తులను నియమించే విషయంలో ఇప్పుడు అమల్లో ఉన్న కొలీజి యన్ విధానానికి తాను వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. కొలిజియం విధానం లోపభూయిష్టమైందని, ప్రదాన న్యాయమూర్తి ఎంపికకు ఒక హేతు బద్ధమైన విధానం అవసరమని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్ర మంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి రాకతో కదిరి వైసిపి నాయకులు కార్యకర్తల్లో సరికొత్త జోష్

విస్తృత స్థాయి సమావేశానికి భారీగా వైసిపి శ్రేణులు

(మొదటి పేజీ తరువాయి) కల్పించకుండా మోసం చేశాడన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సిపి శ్రేణులు తిరగులేని శక్తిగా ఎదగాలని వైఎస్ జగన్ లక్ష్యం మేరకు 175 అసెంబ్లీ స్థానాలకు అందచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నిరంతర కృషి, శ్రమతో కార్యకర్తలు నాయకుల శ్రమతో కదిరి నియోజకవర్గం నుండి వైసిపిని గెలిపించాలన్నారు.

20 19 ఎన్నికల్లో స్థానిక ప్రతిపక్ష నేతకు బుద్ధి చెప్పే విదంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిషలు కష్టపడి తనకు 28 వేల మెజార్టీతో ఎమ్మెల్యే పదవిని ఇచ్చారన్నారు. కదిరి నియోజకవర్గంలో 30 సంవత్సరాల కలను సాకారం చేస్తూ ముఖ్యమంత్రి సాకరంతో 3 నేలలోనే మనకు అందచేశాడన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చలవ వల్ల జల యజ్ఞంలో బాగంగా క్రిష్ణా మిగులు జలాలను హంద్రీనీవా సుజలస్రవంతి ద్వారా తనకల్లు, నల్లచెరువు, కదిరి మండలాల్లోని చెరువులకు 3 సంవత్సరాలుగా నింపుతూనే ఉన్నామన్నారు. తలుపుల, గాండ్లపెంట మండలాలకు కూడా నీటిని అందిస్తామని మరో 15 రోజుల్లో మంత్రి పెద్దిరెడ్డి చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభిస్తామన్నారు. రాయచోటి కదిరి డబుల్ రోడ్డు నిర్మాణం త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. వచ్చే ఎన్నికల కురుక్షేత్రానికి 16 నెలలు కాలం మాత్రమే సమయం ఉందని ప్రతి వైసిపి కార్యకర్త సైనికుల్లా పని చేసి కదిరి నియోజకవర్గానికి 50 వేలు మెజార్టీ సాధించి ముఖ్య మంత్రి జగన్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎంపి షాశీర్, కర్నల్ నిజాం, సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, జక్కల ఆదిశేషు, వాల్మీకి పాఠశాల అధినేత పవన్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పరికి నజిమున్నిసా సాదిక్, ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేము షోలు చేయం.. శాశ్వత పనులు చేపడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి) గడపకు నేరుగా సంక్షేమ పథకాలను అందించి సంక్షేమం అంటే ఏమిటో చేతల్లో చేసిచూపించారని వివరించారు. అదే విధంగా మూడున్నరేళ్ల పాలన లోనే గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 600 కోట్లకు పైగా ఖర్చు చేసి, ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల కొన్ని చిన్న చిన్న రోడ్లలో వర్షపు నీరు నిలిచి రోడ్లు దెబ్బతింటే ప్రతిపక్ష పార్టీల నేతలు గంపెడు మట్టివేసి పబ్లిసిటీకి తెరలేపుతున్నారని విమర్శించారు. 2014 నుంచి 2019వరకు బిజెపి జనసేన భాగస్వామ్యంతో టీడీపీ అధికారంలో ఉందని, ఐదేళ్ల పాలనలో ఒక్క రూపాయి రోడ్లకు ఖర్చు చేశారా అని ఆయన ప్రశ్నించారు. నేడు మేయర్ డిప్యూటీ మేయర్ పాలక వర్గం కలిసి కట్టుగా నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే దెబ్బతిన్న రోడ్లకు శాశ్వత ప్రాతిపదికన దృష్టి సాధించడంతోపాటు తాత్కాలికంగా ప్యాచీ వరుకులు వేయిస్తున్నారని పేర్కొన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను దృష్టి మళ్లించేందుకే ప్రతిపక్షాలు హంగామా చేస్తున్నారని, వారి జిమ్మిక్కులను నగర ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహజత్య, పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

క్రీడల ద్వారా మానసిక, శారీరక వికాసం కలుగుతుంది - ఎంఇఒ నాగరాజు

బహుమతులు అందచేస్తున్న ఎంఇఒ నాగరాజు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 18 ప్ర

04ATP18_04ATP18.qxd 18-12-2022 PM 11:11 Page 1

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా క్రీడా పోటీలు
- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, డిసెంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ వ్యప్తంగా అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, వాలీ బాల్ పోటీలు 19వ తేదిన నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఆదివారం ఆమె పత్రికా ప్రకటన విడు దల చేస్తూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో 20వ తేది మొక్కలు నాటే కార్యక్రమం నియజకవర్గంలోని ఆరు మండలాల్లో స్వ యం సహాయక సంఘాల మహిళలకు మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 21వ తేది బుక్కరాయ సముద్రం మం డలం రోటరీ పురంలోగల ఎస్ఆర్ ఐటి కళాశాలలో కేక్ కటింగ్, మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజ కవర్గంలో ఆరు మండలాల్లో ఎంపికైన 18 మందికి నియోజక వర్గస్థాయిలో పోటీలు నిర్వహించి విజేతలకు మొదటి బహుమతిగా 10వేలు, రెండో బహుమతిగా 7,500, 3వ బహుమతి 5వేలు, కన్సోలేషన్ బహు మతిగా ఒక్కొక్కరికి 1000 చొప్పు న ఇవ్వడం జరుగు తుందన్నారు. కబడ్డీ, వాలీ బాల్ పోటీలలో విజేత లుగా నిలిచిన విద్యార్థులకు వేరువే రుగా మొదటి బహుమతి 10వేలు, రెండో బహుమతి 5వేలు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

అమ్మవారి వజ్రాల చీరను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వైవీఆర్

పామిడి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం నందు ఆదివారం అమ్మ వారికి రాజేశ్వరీ విశ్వనాథ్ సమర్పించిన వజ్రాల చీరను గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆవిష్కరించారు. వాసవీమాతృమండలి వారు వివిధ రకా ల సుగంధ పుష్పాలతో అమ్మవారిని అలంకరించగా ఎమ్మెల్యే వై.వెం కట్రామిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. పెద్దఎత్తు న ఆలయానికి చేరుకున్న మహిళలు నవధుర్గపూజ, తొమ్మిదిమార్లు మణిధీప వర్ణన పూజలను సామూహికంగా చేపట్టారు. అంతకుముందు వజ్రాల చీరను తొమ్మిది కళశాలు, వివిధ రకాల పూలతో అలంకరించి రాజేశ్వరీ విశ్వనాథ్ గృహం నుండి మేళతాళాలతో దేవాలయానికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. వాసవీమాతృ మం డలి అధ్యక్షురాలు రాజేశ్వరీ, అనంతపురం, గుత్తి ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు స్వర్ణలత, బాగ్యలక్ష్మి, ఆర్యవై శ్యసంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ మూర్తి, స్థానిక అధ్యక్షులు ఉపేంద్ర, ఉపాధ్య క్షులు నల్లయ్య, నాగార్జున, కార్యదర్శి సతీష్‌కుమార్, సహా య కార్యదర్శులు రామ్మో హన్, అమర్నాథ్. మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం.

ఆత్మరామాలయం అభివృద్ధికి చర్యలు
- రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, డిసెంబర్ 18 ప్రభాతవార్త

శింగనమల నియోజక వర్గం లోని మండల కేంద్రంలో వెలసిన పురాతన శ్రీ ఆత్మా రా మాలయాన్ని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహా దారు లు ఆలూరు సాంబశివారెడ్డి టిటిడి డివైఇఒ గుణభూషణ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లా డుతూ.. టిటిడి ఆధ్వర్యంలో పురాతన రామాలయ అభివృద్ధి పనులు చేప డుతున్నట్లు తెలిపారు. దాదాపు దేవలయం అభివృద్ధి కొరకు 5కోట్ల రూపా యలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆలూరు రమణారెడ్డి, డా.శివశంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జెల్లి శ్రీనివాసులు, ఆ పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

దేవాలయంను పరిశీలిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

స్వచ్ఛత కోసం స్వచ్ఛందంగా పనిచేద్దాం
- నగర మేయర్ మహ్మద్ వసీం

రాలీని ప్రారంభిస్తున్న మేయర్ వసీం

రాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త

స్వచ్ఛత కోసం స్వచ్ఛందంగా పనిచేద్దామని నగర వాసులకు నగర మేయర్ మహ్మద్ వసీం పిలుపునిచ్చారు. క్లాప్ ప్రచార కార్యక్రమంలో భాగ ంగా ఆదివారం నగరంలోని టవర్‌క్లాక్ వద్ద విద్యార్థులు, ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మేయర్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయబాస్కర్‌రెడ్డి, కమిషనర్ భాగ్యలక్ష్మి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. అందరి సహకారం తోనే నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ సాధ్యమవుతుందన్నారు. నగరం లో స్వచ్ఛత సాధన కోసం మహిళలు చెత్తను చెత్త బండి వచ్చినప్పుడు అం దులోనే వేయాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని సూచించారు. తడి చెత్త పొడి చెత్తను వేరువేరు చేసి ఇంటి వద్దకే చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ప్రజలకు సూచించారు. అందరి సహకా రంతో నగరాన్ని స్వచ్ఛ అనంతగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా టవర్‌క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పోరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి పాటుపడుతాం
- పెరుమాళ్ళ జీవానందరెడ్డి

పామిడి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

విద్యాభివృద్ధికి పాటు పడు తామని టిడిపి సీనియర్ నా యకులు పిజేఆర్ ట్రస్టు వ్య వ స్థాపకులు పెరుమాళ్ళ జీవా నందరెడ్డి పేర్కొన్నారు. స్థాని క సరస్వతీ విద్యామందిరం పాఠశాలలో ఆదివారం జరిగిన నూతన గదుల ప్రారం భోత్సవ కార్యక్రమానికి పెరు మాళ్ళ జీవానందరెడ్డి హాజరయ్యారు. నూతన గదుల నిర్మాణానికి గత మేలో రూ. 5 లక్షల విరాళాన్ని అందించిన పెరుమాళ్ళ జీవానందరెడ్డిని పాఠశాల కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. విద్య తోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుం దన్నారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని సూచిం చారు. సామాజికసేవ ద్వార పేదరికాన్ని పారద్రోల టమే లక్ష్యంగా పిజేఆర్ ట్రస్టు ముందుకు సాగుతుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు

.పెరుమాళ్ళ జీవానందరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం.

డిగ్రీ కళాశాలల మధ్య అంతర కళాశాల మధ్య అంతర కళాశాలల క్రికెట్ పోటీలు

క్రీడాకారులకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న దృశ్యం

క్రికెట్ బ్యాటింగ్ చేస్తూ పోటీలు ప్రారంభిస్తున్న విసి

ఎస్కేయూ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల మధ్య అంతర కళాశాల మధ్య అంతర కళాశాలల క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభ మ య్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మా చిరెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొని ఎస్కేయూ మెయిన్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. ఈ పోటీలలో విశ్వవిద్యాలయ పరిధి లోని 35 కళాశాలలో పాల్గొంటున్నట్లు ఎస్కేయూనివర్సిటీ పరిధిలో మూడు గ్రౌండ్స్‌లో ఆర్డిటిలో మూడు గ్రౌండ్స్‌లో మ్యాచ్‌లు జరుగుతాయని స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ డా.ఎంవి.శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విసితోపాటు రిజిస్ట్రార్ ఎం.వి.లక్ష్మయ్య కూడా పాల్గొన్నారు.

అకడమిక్ కన్సల్టెంట్ పోస్టుకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

ఎస్కేయూ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం బిఈడి క్యాంపస్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజికల్ సైన్స్ (మెథడాలజీ) అకడమిక్ కన్సల్టెంట్ పోస్టుకు (2022-2023) విద్యా సంవత్సరానికిగాను 24/12/2022న వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్ఆర్.సదాశివరెడ్డి తెలిపారు. అర్హతలుగల అభ్యర్థులు 24 ఉదయం 10 గటలకు బిఈడి కళాశాలలో సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు, 2 సెట్లు జిరా క్స్ కాపీలతో హాజరు కావాల్సి ఉంటుందని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు ఆన్‌లైన్‌లో చూడాలని ప్రిన్సిపాల్ ఎన్.ఆర్.సదాశివరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉపకులపతి రామకృష్ణారెడ్డి

ఎస్కేయూ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఇంపార్ట్ ఆఫ్ మైక్రో ఫైనాన్స్ ఆన్ రూరల్ డెవలప్‌మెంట్ షెడ్యూల్ క్యాస్ట్ ఉమెన్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ పుస్తకాన్ని శ్రీకృ ష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ లక్ష్మయ్య, పరీక్షల విభాగం డైరెక్టర్ రమణలు కలిసి ఆవిష్కరించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉపకులపతి తదితరులు

వధన్య టాలెంట్ టెస్ట్‌కు అనూహ్య స్పందన
- ఈ నెల 22న విజేతల ఎంపిక, బహుమతుల ప్రదానం

వధన్య జనసొసైటీ సభ్యులతో జిల్లా కలెక్టర్‌బసంత్‌కుమార్, విద్యాధికారి యు.మీనాక్షిలు

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్, డిఇఓ

కొత్తచెరువు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు ప్రభుత్వం శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల, శ్రీ విద్య, నారాయణ, శాంతి నికేతన్ పాఠశాలల్లో ఆదివారం జన సొసైటీ ఆధ్వర్యంలో వధన్య గణిత టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, జిల్లా విద్యాధికారి యు.మీనక్షిలు పరీక్షల కేంద్రాలను సందర్శించి పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సం దర్భంగా వధన్య జనసొసైటీ సభ్యులను వారు అభినందించారు. శ్రీ సత్యసా యి జిల్లాలోని కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి, ధర్మవరం మండలాలకు చెందిన 235 పాఠశాలకు చెందిన 9,10 తరగతులు చదువు తున్న విద్యార్థి నీ విద్యార్థులు ఆదివారం కొత్తచెరువు కేంద్రంగా ప్రముఖ గణిత శాస్త్రవేత్త దివంగత శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని వధన్య టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు వారు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ టాలెం ట్ టెస్ట్‌కు 4,100 మంది హాజరైనట్లు వారు తెలిపారు. ఈ నెల 22వ తేదిన విజేతలను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేయనున్నట్లు జనసొసైటీ సభ్యులు తెలియజేశారు.

మంత్రి పెద్దిరెడ్డికి ఘనస్వాగతం పలికిన వైసిపి శ్రేణులు

కదిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : కదిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డికి వైసిపి నాయ కులు, కార్యకర్తలు ఘనస్వా గతం పలికారు. ఈ సందర్భంగా మం త్రి పెద్దిరెడ్డితో పాటు ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి ఘజమాలలు వేసి సత్కరించారు. కదిరి పట్టణం మొత్తం వైసిపి నాయ కులు, కార్యకర్తలు భారీ స్థాయిలో ర్యాలి, బైక్ ర్యాలి నిర్వహించి సిద్ధారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ సంబ రాలు జరుపు కున్నారు. పురవీధుల్లో ఎక్కడ చూసినా వైసిపి జెం డాలు, ఫ్లెక్సీలు రెపరెపలాడాయి ఈసందర్భంగా సిద్ధారెడ్డి మాట్లాడుతూ పెద్దిరెడ్డి రాకతో కార్యకర్తల్లో కొత్త జోష్ వచ్చి వైసిపి పార్టీకి మరింత శక్తివంతంగా తయారైందని తెలిపారు.

మంత్రి పెద్దిరెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

మంత్రి పెద్దిరెడ్డి హమీతో అసమ్మతి నేతలందరూ ఏకం

కదిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : కదిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి హమీతో గత కొన్ని నెల లుగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డిపై తిరుగు బాటు చేసి అసమ్మతి వెల్లగ క్కుతున్న నేతలు సిఈసి సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ బత్తల హరిప్రసాద్, జగదీశ్వర్‌రెడ్డి, కెఎస్ బాహుద్దీన్ తదితర నేతలను మంత్రి బుజ్జగించి వారితో చర్చించి వారందరిని ఒకతాటిపైకి తీసుకురా వడంలో సఫలీకృతులయ్యారు. ముఖ్య ంగా వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పనిచేస్తేనే వైసిపి గెలు స్తుందని ప్రజలు, కార్యకర్తలు, నాయకులు అయోమ యానికి గురిచేస్తే నష్ట పోయేది పార్టీనేన ్న సంగతి గుర్తెరిగి మసలుకోవాలని వారికి హితబోధ చేశారు. ఈ సందర్భంలో వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి నుంచి ఎమ్మెల్యేగా ఏ అభ్యర్థి పోటీచేసినా తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. వారి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. దీంతో పాటు మిగ తా నలుగురు కూడా పార్టీ గెలుపుకే కృషి చేస్తామని మంత్రికి తేల్చిచెప్పారు.

అసమ్మతి నేతలను బుజ్జగిస్తున్న మంత్రి

అట్టహాసంగా ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయ క్రీడల ముగింపు సభ

అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల ఆలమూరులో క్రీడా ముగి ంపు ఘనంగా జరిపారు. ఆచార్య ఎన్‌జి.రంగ విశ్వవిద్యాలయం 2022-23 సంవత్సరం అంతర్భాగ, అనుబంధ కళాశాల విద్యార్థు లకు అంతర కళాశాల స్థాయి క్రీడా ఆటలు, సాంస్కృతిక, సాహిత్య విభాగాలలో రెండు దశ పోటీల లో భాగంగా శ్రీకృష్ణదేవరాయ వ్యవ సాయ కళాశాల, అనంతపురం పోటీలు నేటితో ముగిసాయి. విప్పవి ద్యాలయ పరిధిలోని 16 కళాశాలల విద్యార్థులు, విద్యార్థి వ్యవ హారాల అధికారులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ శ్రీ కృష్ణ దేవరాయల వ్యవసాయ కళాశాల వేదికగా ఎంచుకో వడం మంచిదని, కళాశాల యాజ మాన్యం వారు సహకరించారని వారి అభిప్రాయం తెలియజేశారు. అనంతరం అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్య అతి థులు డా.పి.సాం బశివరావు మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితా ల్లో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, శారీరక, మానసిక వికాసానికి క్రీడ లు దోహదం పడతా యని తెలిపారు. బాలాజీ విద్యా సంస్థల కరస్పాండెం ట్, సెక్రెటరీ డా. పల్లె రఘు నాథరెడ్డి మాట్లాడుతూ.. విద్యతోపాటు క్రీడలు మానవ జీవితంలో శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయని తెలిపారు. డా.పద్మలత మాట్లాడుతూ.. ఓటమి అనేది విజయానికి సోమానం అని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తి, ప్రేరణ మంచి ప్రవర్త న, సమిష్టి కృషితో పోటీలలో పాల్గనాలని తెలిపారు. ఫుట్‌బాల్ పోటీలలో భాగంగా వ్యవసాయ కళాశాల, నైరా విజేతలుగా, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి రన్నర్స్ గా నిలిచారు. వాలీబాల్ పోటీలలో భాగంగా వ్యవసాయ కళాశాల, నైరా విజేతలుగా, వ్యవ సాయ కళాశాల, బాపట్ల ర్నర్స్‌గా నలిచారు. బాస్కె ట్ బాల్ పోటీలలో వ్యవ సాయ కళాశాల, బాపట్ల విజేతలుగా, వ్యవసాయ కళాశాల, నైరా రన్నర్స్‌గా నిలిచారు. బాల్ బ్యాడ్మింటన్ పోటీల లో భాగంగా వ్యవసాయ కళాశాల, బాపట్ల విజేతలుగా, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతి రన్న ర్స్ గా నిలిచారు. క్యారమ్స్ పోటీలలో భాగంగా శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి విజేత లుగా, శ్రీ కింజరపు యర్రనాయుడు వ్యవసాయ కళాశాల, ఏత్చేర్ల రన్నరన్స్ గా నిలిచారు. చెస్ పోటీలలో భాగంగా శ్రీ వేంక టేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి విజేత లుగా, వ్యవసాయ కళాశాల రాజ మహేం ద్ర వరం రన్నర్‌స్గఆ నిలిచారు. టేబుల్ టెన్నిస్ పోటీలలో భాగంగా వ్యవసాయ కళాశాల బాపట్ల విజే తలుగా, కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బాపట్ల రన్నర్స్‌గా నిలిచి నట్లు విశ్వవిద్యాలయ వ్యాయామ విభాగాపదితి డాక్టర్ ఆర్.రవి కాం త్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ విద్యా ర్థుళ వ్యవహారాల డీన్.డా. పి.సాంబ శివరావు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీ బాలాజీ విద్యా సంస్థల సెక్రెటరీ డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి, చైర్మన్ డా.పల్లె వెంకటకృష్ణ కిషోర్‌రెడ్డి, కళాశాల అసోసియేట్ డీన్ డా.బి. రవీంద్రనాథ్‌రెడ్డి, డా.పద్మలత, ప్రధాన శాస్త్రవేత్త, రెడ్డిపల్లి, డాక్టర్ నారాయ ణరెడ్డి, అసోసియేట్ డీన్ ఉద్యాన కళా శాల ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివా సులురెడ్డి, డీన్ ఆఫ్ అకాడమిక్స్ పిడికెకె డాక్టర్ సంతోష్‌రెడ్డి, విశ్వవిద్యాల య వ్యాయామ విభాగ అధిపతి డా.రవి కాంత్‌రెడ్డి పాల్గొన్నారు. అతిథ్య కళాశాల అయిన శ్రీ కృష్ణ దేవరాయ వ్యవసాయ కళాశాలను అధికారులు, వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు ఎంతగానో కొనియాడారు.

గెలుపొందిన విద్యార్థులు

శివసాయిబాబా ఆశీస్సులు పొందిన అర్బన్ బ్యాంకు చైర్మన్

అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం అర్బన్ బ్యాంకు ఎన్నికల విజయం బాధ్యతను పెంచింది జెఎల్ మురళీ కర్నూలు జిల్లాలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కాశీ బుగ్గ శివసాయి బాబా ఆధ్వర్యంలో విజయం సాధించిన, పాలక వర్గ సభ్యులను మాజీ కార్పోరేషన్ డైరెక్టర్ రాయల్, సన్మానించి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా శివసాయి బాబా ఆశ్రమ పీఠాధిపతి అయిన శివసాయి బాబా మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాతో నాకు ప్రత్యేమైన అనుబధం ఉందని ఇటీవల జరిగిన అనంతపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో విజయవం సాధించిన బ్యాంకు మురళీధర్, పాలక వర్గ సభ్యులకు నా ఆశీస్సులు అందజేస్తున్నానని చిన్న వయస్సులోనే ఆయన మురళీధర్ గొప్ప భవిష్యతత్తను పొందాలని బ్యాంకుని గత ఐదు సంవత్స రాలలో అభివృద్ధి చేసి బ్యాంకు ఆర్థక వ్యవహారాలలో పారదర్శకంగా ఉన్నం దుకు ఆయనకు ఇలాంటి గొప్ప విజయం దక్కిందని రాబోయే రోజుల్లో కూడా సుపరిపాలన అందించాలని, రాజకీయ జీవితంలో దినదిన అభివృద్ధి చెందాలని ఆయన ఆశీర్వదించి సన్మానం చేయడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ.. ఈ అనం త అర్బన్ బ్యాంకు ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకంగా జరిగిన సందర్భంలో అనంత ప్రజలు మాపై నమ్మకం ఉంచి మాకు ఇంత గొప్ప విజయాన్ని అందించారు. వారికి మేము తిరిగి కాపలా దారులు ఉంటూ ప్రతి ఒక్క రూపాయికి జవాబు దారి ఉంటామని ఆయన తెలిపారు. ప్రముఖ ఆధ్వర్యంలో శివ సాయి బాబా ఆశీస్సులు మాకు అందిం చడం చాలా సంతోష దాయకమ ని ఆ యన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ బోయ కృష్ణకుమార్ సుంకర రమేష్ మాగిశెట్టి చంద్రశేఖర్ సిపిఐ నాయ కులు డైరెక్టర్ బావిగడ్డ రమణయ్య, వడ్డే వెంకటాద్రి, వడ్డే మని రొళ్ల భాస్కర్ మణికంఠబాబు, చెక్క నాగేంద్ర, విజి లోకనాథ్, జీలాన్ భాషా, మార్కెట్ శ్రీధర్, సునీల్, అనిల్‌నాయుడు, జై కృష్ణ మహ్మద్ రఫి, గోల్డ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామీజీతో అర్బన్ బ్యాంకు చైర్మన్

అంగన్‌వాడీ ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోండి - సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల, డిసెంబర్ 18 ప్రభాతవార్త

శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్య కర్తలు మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టుల భర్తీకి ప్రభు త్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని సిడిపిఓ ఉమా శంకరమ్మ పేర్కొన్నారు. గార్లదిన్నె, నార్పల, బుక్కరాయ సముద్రం, శింగనమల మం డలంలో మొత్తం కార్యకర్తల పోస్టులు రెండు, సహాయకురాల పోస్టులు 8, మినీ అంగన్‌వాడీ కార్యకర్లపోస్టు 1 భర్తీ చేయనున్నట్లు తెలిపారు. 19-12-2022 నుంచి 24/12/2022 సాయంత్రం 5 గంటల్లోపు అర్హులైన మహిళా అభ్యర్థుళ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తు చేసు కునే అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై 1/07/2022 నాటికి 21 సంవ త్స రాలు నిండి 30 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతా ల్లో గల వారికి 21 సంవత్సరాలు నిండిన వారు లేని యెడల 18 సంవత్స రాలు నిండిన వారు కూడా అర్హులే అన్నారు. అభ్యర్థులు దరఖాస్తుతోపాటు కులం, నివాసం, పుట్టిన తేది 10వ తరగతి మార్క్స్ మెమో, ఆధార్, వికలాంగత్వం, టీసీ, స్టడీ సర్టిఫికెట్లపై ఏదైనా గెజిటెట్ అదికారితో ధృవీ కరణ పరిచినవి జరతపరచాలన్నారు. ఇటీవ ల తీసిన ఫోటోను దరఖాస్తుపై అతికించి ఫో టోపై ఇంకుపెన్నుతో సంతకం చేయాల న్నా రు. పూర్తి చేసిన శింగనమల కార్యాలయ ంలో సమర్పించాలన్నారు. అంగన్ వాడీ కార్య కర్తల పోస్టులు మదిరేపల్లి ఓసి, మద్దల పల్లి బిసి- ఎ, అంగ న్‌వాడీ సహాయ కుల పోస్టులు నల్లపరెడ్డిపల్లి, విహెచ్ఎ లోకోమోటో డిజేబుల్, ముంటి మడుగు బిసిడి, కల్లుమడి బిసిసి, ఏఎస్ఆర్ కాలనీ 1 బిసి ఇ, తుంపెర-2 ఎస్సీ, వడియంపేట 1బిసిఎ, మంగళవీది-2 ఓసి చింత వనం-1 ఓసి, మినీ అంగ న్‌వాడీ కార్యకర్త నడిమిదొడ్డి ఎస్టీ అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్నారు.

సిడిపిఓ ఉమా శంకరమ్మ

ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఇఓల సంఘం రాష్ట్ర, రెండు జిల్లాల కార్యవర్గ సభ్యుల ఎన్నిక

హెచ్ గురుప్రసాద్, వెంకటరమణనాయక్, తార చంద్ర నాయక్, సుబ్రహ్మణ్యం, సుధాకర్‌నాయక్, గోపాల్‌నాయక్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ ప్రధానోపాధ్యా యులు, మండల విద్యాశాఖ అధికారుల సంఘం రాష్ట్ర, రెండు జిల్లాల కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఈ రోజు సాయంత్రం నాలుగు గంటలకు ఉపాధ్యాయ భవన్ వేదికగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులుగా వెంకటరమణనాయక్ (ఎంఇఓ పుట్టపర్తి), రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా గురుప్రసాద్ (హెచ్ఎం గూగూడు), అనంతపురం జిల్లా అధ్యక్షులుగా తారా చంద్రనాయక్ (ఎంఈఓ గార్లదిన్నె), జనరల్ సెక్రెటరీగా సుబ్రహ్మణ్యం (హెచ్ఎం అమలదిన్నె), సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా సుధాకర్ నాయక్ (ఎంఇఓ ముదిగుబ్బ), జనరల్ సెక్రెటరీగా గోపాల్ నాయక్ (హెచ్ఎం కృష్ణపురం)లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది. ఈ కార్యక్రమ